# పద్ధతి

కేతు విశ్వనాథరెడ్డి

## ఊళ్లో పెళ్ళయితే కుక్కలకు హడావిడి అంటారు. కాలేజీలో యెన్నికలొస్తే యే రకం జంతువుల హడావిడి వుంటుందో తనకు అర్థంకాదు!

**అప్పుడే రెండు కుల శిబిరాలూ యుద్ధానికి అయత్తమై వున్నాయి. ఈ ఎన్నికల సముద్రపు ఆటూ పోటూ యెప్పు డాగిపోతుందా అని తానూ, తన స్టాఫ్ భయాందోళనలతో చస్తోంటే ఈ చెట్టుకింద ప్లీడరు జనార్దనరెడ్డి తయారవుతున్నాడు.**

కాలేజీ కమిటీ మెంబరు దర్జా: వస్తున్నా నంటూ ఫోను; పద్ధతి పద్ధతి అంటూ యిక చంపుతాడు. ఉపాధ్యాయ వృత్తి అందరికీ లోకువే. ప్రైవేటు కాలేజీకి అందరూ మొగుళ్ళే.

ప్రిన్సిపల్ విసుక్కున్నాడు. కాలేజీ ఆవరణలోని సర్కారు తుమ్మకంప మధ్య రాచబాటలో విలాసంగా వస్తున్న కాలేజీ కమిటీ మెంబరు జనార్దనరెడ్డి కిటికీలోంచి కన్పించేడు. కాలేజీని ఈ సర్కారు తుమ్మ కంప పట్టుకున్నట్లు పట్టుకుంటాడు యిక, అనుకున్నాడు. గదిలోపలకి వచ్చిన జనార్దనరెడ్డిని అయిష్టంగా "కూర్చోండి" అన్నాడు. ఆలోపే వచ్చిన వెంకురెడ్డిని చూసి "ఓ మీరూ తోడు వచ్చేరా" అని ఫైలేదో చదువుతూన్నట్లు కాసేపు నటించి "ఇక చెప్పండి" అన్నాడు.

ప్రిన్సిపల్ యెదురుగా కుర్చీలో తాపీగా కూర్చొని, టేబుల్ మీది ఆష్ట్రే ముందుకు జరుపుకొని, సిగరెట్టు ముట్టించి పొగ వదులుతూ జనార్దనరెడ్డి అందుకున్నాడు.

"పద్ధతంటే పద్ధతే. కాలేజీ ఈ ఊళ్లో మొదలుపెట్టినప్పట్నుంచీ అంతే. కమిటీ ఛెయిర్మన్ మనవాడు. కరసాండెంట్ వాళ్ళ మనిషి. కమిటీ మెంబర్లు మనవాళ్ళు నలుగురూ. వాళ్ళు నలుగురూ. ఆ మధ్య డి. ఈ. వోగా హరిజనుడెవడో మన జిల్లా కొస్తే ఓ హరిజనున్ని కమిటీ మెంబరుగా వేసుకున్నామనుకో- పద్ధతి తప్పి ఆపద్ధర్మంగా. వాడు లూజు గూటం. ఎప్పుడైనా పెరికి అవతల వెయ్యొచ్చు. స్టూడెంట్స్ యూనియన్‌లో మాత్రం పద్ధతి లేకుండా వుందా? ఈసారి కొమ్ములు మొలిచి యెలక్షన్లకు దిగేరు. వాళ్ల హైదరాబాదులో మన పలుకుబడి తగ్గిందని. ఈ యెలక్షన్లు జరగకుండా చూడు. కాలేజీ చెయిర్మన్ మనవాడి కివ్వమను. సెక్రటరీ వాళ్ళను తీసుకోమను. పద్ధతి నిలుస్తుంది."

జనార్దనరెడ్డి "పద్ధతి" "పద్ధతి" వుపన్యాసానికి ప్రిన్సిపల్‌కు నవ్వురాలేదు; వళ్ళు కంపరమెత్తింది. ఆయన మౌనాన్ని చూసి, జనార్దనరెడ్డి మరింత విజృంభించేడు.

"యేం మాట్లాడవు? ఈ కాలేజీ కమిటీ, ఈ స్టూడెంట్స్ యెలక్షన్లూ పోనివ్వు. కాలేజీలో వుద్యోగాలు కూడా మనవాళ్ళకూ. వాళ్ళకూ సమాన పంపకాలు చేస్తూనే వున్నాం కదా – పద్ధతి ప్రకారం, కోన్‌కిస్కా కులంగాళ్ళు వొకరో యిద్దరో వున్నారనుకో. రాజకీయాల్లో ఆ పద్ధతి రక్తమే వుండి వుంటే ఈ పద్ధతి మనిషిని ముఖంమీద తన్ని వుండేవాడు. తనమీద తనకు కోపం వస్తోంది. అసహ్యం కలుగుతోంది; మరీ ఈ యేడాదిగా ప్రిన్సిపల్ పదవి; కాలేజీనేదో వుద్ధరించాలనుకున్న పదవి తన మూలుగుల్ని పీలుస్తోంది.

ప్రిన్సిపల్ తమాయించుకొని సానునయంగా అన్నాడు : "ఈ యేడాది పిల్లలిట్లా మరీ అన్యాయంగా కులంమీద చీలిపోవడం మన కాలేజీ దౌర్భాగ్యం. యెవరి చలవైనా గొడవలూ, అల్లర్లూ పిల్లల భవిష్యత్తును పాడుచేస్తాయి. అదే కమిటీ ఛెయిర్మన్‌గారికీ, కరస్పాండెంటుగారికీ చెప్పేను. మా స్టాఫ్ మెంబర్లక్కూడా గుర్తు చేసేను. మీ కోపం రాకపోతే ఒక మాట చెబుతాను.... యెవరికైనా మంట నెగదోయటానికి యెంతోసేపు పట్టదు...."

జనార్దనరెడ్డికి కోపం వచ్చింది. వ్యంగ్యంగా అన్నాడు

"అవున్లే. మంటలు యెగదోయవద్దనేగా ఆ వెంకట్రామానాయుడికి స్టూడెంట్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్‌షిప్ యిచ్చేవు"

ప్రిన్సిపల్ అంటించేడు.

"ఆ పద్ధతిలోనే ఈ వెంకురెడ్డికి కూడా ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌షిప్ యిచ్చింది."

యిష్టం లేకపోయినా తప్పదు. యేమైనా అసలు పద్ధతి తప్పి, ఛెయిర్మనుకు పోటీ పెడతాం. సెక్రటరీకి పెడతాం, ప్రతి క్లాసుకూ పోటీ పెడతాం అంటే యిక్కడ మన వాళ్ళెవళ్ళూ గాజులు తొడుక్కొని కూచోలేదు." జనార్దనరెడ్డి తన యెడమ చేతికి దళసరి గాజులా వున్న వాచ్ చెయిన్‌ను పైకి లాక్కున్నాడు.

జనార్దనరెడ్డి మాటలు వింటూంటే ప్రిన్సిపల్‌కు కడుపులో తిప్పుతోంది. 'మనవాళ్ళు, మనవాళ్ళు!' ఈ కుల మందలో తనకు సభ్యత్వమిచ్చినట్లు; తాను చేరినట్లు!! తనలో పదేళ్ళ కిందటి

అంతవరకూ వింటూ మౌనంగా కూచున్న ఎకనమిక్స్ హెడ్ వెంకురెడ్డి అభేద్యమైన చిరునవ్వు మాత్రం నవ్వి వూరుకున్నాడు.

"నేను చెప్పేది చెప్పేను - నా పద్ధతి అది. యేదో మనవాడని."

ప్రిన్సిపల్ చేసినందుకు.... నీ యిష్టం.... అదే వాళ్ళయితే.... జనార్దనరెడ్డి లేచి వెళ్ళిపోయేడు. వెంట వెంకురెడ్డి లేచి తోకలా అనుసరించేడు.

రాస్కెల్! యేదో మనవాడని అట-కుల ప్రేమ కారిపోతున్నట్లు; యే క్వాలిఫికేషన్‌లు లేని సన్నాసి తానయినట్లు; యే సీనియారిటీనో తప్పించి తన నెత్తిన కిరీటం పెట్టినట్లు!.... నీ పన్నాగం నాకు తెలుసు. పిల్లలకు తెలీదు. వెంకురెడ్డి లాంటి స్టాఫ్ మెంబర్ల పుణ్యమా అని రాజకీయ గురువు అయ్యేవు- వాళ్ళపాలిటికి. ఈ పిల్లలైనా యేదో రకమైన రాజకీయాదర్శాల పేర్లతో చీలికొట్టుకున్నా బావుండేది. అర్థంచేసుకోవచ్చు. యే ఆదర్శాలూ లేని ఈ తరం బాగుపడదు. జనార్దనరెడ్లూ, వెంకురెడ్లూ, వెంకట్రామానాయుళ్ళూ కులం దిబ్బలు. ఈ దిబ్బల్లో పేడపురుగులు ఈ విద్యార్థులు. ఈ దేశానికి మోక్షంలేదు.

ప్రిన్సిపల్ మనస్సు నిర్వేదంతో నిండిపోయింది.

"సార్! మీ కోసం స్టూడెంట్లొచ్చేరు" ప్యూన్ పిలుపుతో ప్రిన్సిపల్ ఈ లోకంలోకి వచ్చేడు.

"రమ్మను"

ఓ పది మంది లోపలికి వచ్చేరు: 'అబ్బయ్య నాయుడి గ్రూపు' అని ఆయనకు తెలిసిపోయింది. ఈ గ్రూపులో ప్రసాద్ వుండటమే ఆయనకు ఆశ్చర్యాన్ని కలిగించింది. తినబోతూ రుచులడగటమెందుకు? అనుకున్నాడు,

"కూచోండి" ప్రిన్సిపల్ కుర్చీలు కళ్ళతో చూపించేరు.

కొందరు కూర్చున్నారు, కూచున్న వారిలో హిప్పీ తరం ప్రతినిధి ఒకడు నాందీ పలికేడు.

'ఎలక్షన్లు-మిరేం చేయాలనుకున్నారు?'

"మిరే చెప్పండి" ప్రిన్సిపల్ నవ్వు హిప్పీకి నచ్చలేదు. వివరాలు అడిగేడు.

"ఇండైరెక్ట్ ఎలక్షన్లే వుంటాయికద, యిప్పుడే చెప్పండి: క్లాస్ రిప్రజెంటెటివ్స్‌ను యెవరెవర్ని నిలబెట్టాల్సిందీ మా గ్రూపు డిసైడ్ చేసుకుంది. కేన్వాసుకు కూడా దిగేం. మళ్ళీ డైరెక్ట్ ఎలక్షన్లని అంటారా?" హిప్పీ వివరణ అడిగేడు.

"ఎమర్జన్సీ వుంటే మెరిట్ నామినేషన్లని అనేవారు" గొణిగినట్లు అన్నవాడిని ప్రిన్సిపల్ పట్టించుకోలేదు. నవ్వుతూనే ప్రశ్నించేడు.

"డైరెక్ట్ యెలక్షన్లని యెవరన్నారు? మీ రందరూ కోరేదీ, కాలేజీ కాన్స్టిట్యూషన్లో వుండేదీ యిండైరెక్ట్ యెలక్షన్లే.... ఏవైనా గొడవల్లేకుండా రాజీ కాకూడదా?"

"మీకేం యిబ్బంది సార్! మేం మేం తేల్చుకుంటాం"

"మీరేమంటారు ప్రసాద్, అబ్బయ్యనాయుడూ?"

"వాళ్ళనేదేముంది సార్. మా తరపున నిలబడుతున్నారు. మా గ్రూపు దంతా వొకేమాట. ఈ రాజీలూ గిజీలూ కుదిరే దశ దాటిపోయింది. నామినేషన్లు కాల్ ఫర్ చేయండి" హిప్పీ తరంవాడు రాజకీయ ప్రతినిధిలా జవాబు యిచ్చేడు. హిప్పీ వాలకం చూస్తూంటే దిబ్బలు గెలికే కోళ్ళు జ్ఞాపకానికి వచ్చేయి. ప్రిన్సిపల్‌కు.

"ఆ తర్వాత మీ యిష్టం.యేవైనా అవకతవకలు జరిగితే మాత్రం ఈ కాలేజీ టాపు లేచిపోతుంది.... పదండ్రా" ఛెయిర్మన్ పోటీదారు అబ్బయ్యనాయుడు యింతకంటే మర్యాదగా చెప్పవలసిందేమి లేదన్నట్లు చెప్పేసి కదిలేడు. అందరూ బయటికి నడిచేరు.ప్రసాద్ బయటికి వెళ్ళినవాడల్లా తిరిగివచ్చి ప్రిన్సిపల్‌తో క్షమాపణ ధోరణిలో చెప్పేడు:

"క్షమించండి సార్. మిమ్మల్ని బాధపెట్టాలనే ఉద్దేశం కాదు మాది. మీరంటే స్టూడెంట్స్‌లో అందరికీ గౌరవమే. మీ మనసు మాకు తెలుసు. ఈ గొడవలు నాలాటి కొందరికి బాధగానే వున్నాయి. గ్రామ పంచాయతీ ఎన్నికలే నయమనిపిస్తున్నాయి-మన కాలేజీ ఎన్నికలుకూడా"

"నువ్వెందుకు ఈ రొంపిలో దిగేవు?" ప్రిన్సిపల్ కంఠంలో బాధ ధ్వనించింది.


"పరిస్థితులు సార్."

బయటినుంచి అబ్బయ్యనాయుడు గొంతు పెంచి పిలిచేడు.

"రారా ప్రసాద్! యింకా మాట్లాడేదేముంది? వాళ్ళంతా ఒకటే."

"వస్తాను సార్."

"వాళ్ళంతా ఒకట్టే"......అబ్బయ్యనాయుడూ! నీ వెనుక మీ నాన్న డబ్బు లేకుండా కులంతో ఓట్లు తెచ్చుకో, కులం వాళ్ళంతా ఒకటే అయితే నీకంటే పందల రెట్లు తెలివిగలవాడూ, నీ కులానికే



తీరాలనీ, ఆయా క్లాసుల్లో ఎన్నికయిన అభ్యర్థులను ప్రిన్సిపల్ గదికి చేర్చే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలనీ ప్రిన్సిపల్ ప్రతిపాదించేరు. ప్రతిపాదనమ చిత్తశుద్ధితో అమలుపరచాలనే తీర్మానం మాత్రం నెగ్గింది.

తీర్మానాలెట్లున్నా, కమిటీ ఛెయిర్మన్ కోటారెడ్డి, కరెస్పాండెంట్ రంగయ్య చౌదరిగారలతో మాట్లాడి కుల మెన్నిక



చెందిన ప్రసాద్‌ను ఛెయిర్మన్ కానివ్వు.... నీ చెల్లెల్ని ప్రసాద్‌కిచ్చి చెయ్యవోయ్.... అమాయకుల్ని రెచ్చగొట్టి వాడుకోవటం కాదు.

ప్రిన్సిపల్ మనస్సు జుగుప్సతో అల్లాడింది.

ఆవాళ సాయంత్రం "స్టాఫ్ కౌన్సిల్" సమావేశమయింది. మూడు గంటలు సాగింది. అకడమిక్ చర్చలవల్ల సమస్యలు తేలవని మరోమారు ప్రిన్సిపల్‌కు తెలిసివచ్చింది. తక్షణ సమస్యలపట్ల నిత్య జాగ్రత్తే శరణ్యం. యిండైరెక్ట్ ఎలక్షన్లే అయినా, క్యాంపులు నడవడం ఓటర్లను దాచటం,ఎత్తుకపోవటం లేకుండా క్లాస్ రెప్రజెంటెటివ్స ఎన్నికలు ముగిసిన గంట వ్యవధిలోగా ఛెయిర్మన్, వైస్ ఛెయిర్మన్, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ తదితర కార్యవర్గ సభ్యుల ఎన్నికలు జరిగిఅను ఒక కొలిక్కి తెచ్చి విద్యాసంస్థ మర్యాద కాపాడుదామని ప్రిన్సిపల్ ప్రయత్నాలు సాగించేరు. హైదరాబాదు వెళ్ళిన ఛెయిర్మన్, కరెస్పాండెంట్లు హైదరాబాదు విడిచి రాలేదు. ట్రంకాల్స్ చేసి యిద్దరినీ పట్టుకొనే వేళకు నాలుగు రోజులు గడిచేయి. వాళ్ళిచ్చిన సందేశమల్లా "మరీ గొడవల్లేకుండా చూసుకోమ"నీ, "తామిప్పుడే రాలేమ"నీ. కాలమే సమస్యల్ని



"సత్యభామ సమరం"

చిత్రం : కె. ఆర్. మోహన్, వాల్తేరు

పరిష్కరిస్తుం దనుకుంటూ ప్రిన్సిపల్ "నామినేషను" దాఖలు చేసుకోమని విద్యార్థులకు నోటీసు పంపేడు.

నామినేషన్లు విత్‌డ్రా చేసుకొనే గడువుకు ఒకరోజు ముందురాత్రి రెండు ముఠాల వాళ్ళూ తన్నుకోవలసినచోట్ల తన్నుకున్నారు. జనార్దనరెడ్డి బ్రాందీ షాపూ, వెంకురెడ్డి బావమరది మిలిటరీ హోటల్ ఒక ముఠాకూ; వెంకట్రామా నాయుని తమ్ముడి వైన్‌షాపూ, ఛెయిర్మన్ కొండిడేటు అబ్బయ్య నాయుని తండ్రి సినిమా హాలూ మరొక ముఠాకూ శిబిరాలయ్యేయి. రాత్రి యుద్ధాలు చేసుకోకూడదనే ఒప్పందాలేవి వాళ్ళమధ్య లేవు.

హైదరాబాదునుంచి పరస్పర సహకారంతో చెరొక పర్మిట్‌నూ సాధించుకొని ఒకే కారులో వచ్చిన కాలేజీ కమిటీ చెయిర్మన్, కమిటీ కరస్పాండెంట్ తమ పరోక్షంలో జరిగిన అనర్థాలకు విసుక్కుంటూ రంగంలో ప్రవేశించేరు. కులధర్మ కాటా ముందేసుకున్నారు.

అబ్బయ్యనాయుడు కాలేజి ఛెయిర్మన్ అయ్యేడు. వైస్ ఛెయిర్మన్, సెక్రటరీ పదవులు ఒక నిరంజన రెడ్డికీ, మరొక సుబ్బారెడ్డికీ వశమయ్యేయి. జాయింట్ సెక్రటరీ ఒక రామానాయు డయ్యేడు. సెక్రటరీకి నామినేషన్ వేయించబడిన ప్రసాద్ క్లాస్ రెప్రజెంటెటివ్ మాత్రం అయ్యేడు. ఆ తర్వాత ప్రిన్సిపల్ సలహాతో ప్రసాద్ తెలుగు భాషాసమితి కార్యదర్శి అయ్యేడు. హిప్పీ తరం ప్రతినిధికి ఆ రాత్రి అబ్బయ్యనాయుని భూరి సన్మానం లభించింది.

కాలేజీలో "శాంతి భద్రతలు" నెలకొన్నాయి. కాలేజీ పాడుకాకుండా కమిటీ ఛెయిర్మన్, కరెస్పాండెంట్‌లతో చెప్పి రాజీ ప్రయత్నాలు పద్ధతి ప్రకారం చేసేనని జనార్దనరెడ్డి నలుగుర్లోనూ చెప్పుకున్నాడు.

నెలరోజులు గడిచాయో,లేదో కాలేజీలో కాంటీన్ ఏర్పాటు గొడవతో మళ్ళీ కాలేజీలో హడావిడి మొదలయింది. తనకు ఈ నిత్య మంత్రసాని పని తప్పదనుకున్నాడు, ప్రిన్సిపల్.

కాంటీన్ టెండర్ల విషయమై జనార్దనరెడ్డి ప్రిన్సిపల్ వద్దకు వచ్చేడు. ఈ మారు వెంట వెంకురెడ్డి లేడు, ఛెయిర్మన్ అబ్బయ్యనాయుడు వున్నాడు. జనార్దనరెడ్డి వస్తూనే తన పద్ధతి వివరించేడు:

"యెవరో పిటీషన్లు పెట్టినారని నా బావమరది కాంటీన్ ఎత్తివేశారు. ఆ పద్ధతి మంచా చెడ్డా అనీ నేనిప్పుడు ప్రస్తావించను. ఈ సారి మా తమ్ముడు టెండర్ వేసేడు. వెంకురెడ్డి బావమరది ఆ మిలిటరీ హోటలుగాడుకూడా టెండరు వేసినట్లు తెలిసింది. తక్కువ రేట్లేసి."

"టెండర్సు సీళ్ళు విప్పకముందే ఎట్లా తెలిసింది?"

"వెంకురెడ్డి ప్రచారం చేసుకుంటు న్నారు" అబ్బయ్యనాయుని సత్వర సమాధానానికి ప్రిన్సిపల్ విస్తుపోయేడు. ఆయనకు, అబ్బయ్య నాయునిలో పైకి వెళ్ళే లక్షణాలు కన్పించేయి.

జనార్దనరెడ్డి గింజుకున్నాడు.

"వెంకురెడ్డి పద్ధతి నాకు గిట్టలేదు. కమిటీ మెంబర్ని అయివుండి నా ప్రిస్టేజీ ఏం కావాలి? కాంటీన్లో ఏదో ఆదాయం తగలడుతుందని కాదు. ప్రిస్టేజీ పోగొట్టుకోవటం నా పద్ధతికి వ్యతిరేకం. అబ్బయ్య నాయుని అడగండి నా పద్ధతి."

అబ్బయ్యనాయుడు జనార్దనరెడ్డిని సమర్థిస్తూ అన్నాడు:

"అవును సార్; ఏమైనా వెంకురెడ్డి బావమరిది టెండర్ ఒప్పుతుంటే బావుండదు. స్టూడెంట్స్‌కెవరికీ యిష్టం వుండదు"

దీపావళి శుభాకాంక్షలతో

శ్రీ మహావీర్
సేవింగ్
కార్పొరేషన్

H.O. కోఠి,
హైదరాబాదు

మా 'ఉషం' గ్రూపులో సభ్యులుగా చేరండి.

లక్షల రూపాయల బహుమతులు పొందండి.

'బ్యాంకు గ్యారంటీ కలదు'

మొదటి వాయిదా రు. 20/-లు చెల్లించగానే అందమైన 16" ప్లాస్టిక్ బ్యాగు ఉచితం.

మిగతా వివరములకు మీ సమీప బ్రాంచిని సంప్రదించండి లేదా మాకు వ్రాయండి.

అబ్బయ్యనాయుని మాటల్లో బెదిరింపు ధ్వనించింది. మాటహార్పి ప్రిన్సిపల్ మెల్లిగా అంటించేడు.

"మీ రిద్దరూ ఒకటయితే స్టూడెంట్స్ కందరికీ యిష్టమవుతుంది. అందుకే అంటారు ఒక మంచిపనికి ఏ కులాలూ అడ్డురావని...."

ఏమని సమాధానించాలో యిద్దరికీ తోచలేదు. ఒప్పుకోక చస్తాడా అని యిద్దరూ వెళ్ళిపోయేరు.

వీళ్ళిద్దరూ ఏకం కావటం విచిత్రమే. అయినా సహజమే. బ్రాందీ షాపులూ, సినిమా హాల్సూ పరస్పరం సంభావించుకోకుండా వుండవు.

వాళ్ళను ప్రిన్సిపల్ మరొక్కమారు అసహ్యించుకొన్నాడు.

స్టూడెంట్స్ యూనియన్ కార్యవర్గం సమక్షంలో టెండర్ల పరిశీలన జరిగింది. రేట్లు ఎక్కువ కోట్ చేసేరని జనార్దనరెడ్డి తమ్ముడు. ఎకనమిక్స్ హెడ్' వెంకురెడ్డి బావమరిదిల టెండర్లను ప్రిన్సిపల్ తోసిపుచ్చేడు. కాలేజీ పాత విద్యార్థి. నిరుద్యోగి యువకుడైన జోసఫ్ టెండర్ని ప్రిన్సిపల్ అంగీకరించేడు. జనార్దనరెడ్డి తమ్ముని టెండర్ అంగీకరించటమే కాలేజీ యూనియన్ యిష్టం అని అబ్బయ్యనాయుడు మొండి వాదనకు దిగేడు. ప్రిన్సిపల్ నిస్సహాయంగా ప్రసాద్ వైపు చూసేడు.

ప్రసాద్ శక్తులన్నీ కూడగట్టుకొని తీవ్రంగా అన్నాడు.

"అబ్బయ్యా! నీ యిష్టాన్ని యూనియన్ మీద, స్టూడెంట్స్ అందరిమీదా ఎందుకు రుదుతావు? జనార్దనరెడ్డి తమ్మునికే యివ్వాలని నీకెందుకంత పట్టుదల? మరి మొన్న ఎలక్షన్లలో జనార్దన రెడ్డేదో అవతలివైపు వాళ్ళను రెచ్చగొడుతున్నాడని కులం గొడవలు తెచ్చేవే? ఎందుకు తెచ్చినట్లు? పోనీ జనార్ధనరెడ్డి బావమరిది కాంటీన్ విషయమై పిటీషన్లు పెట్టిందెవరు? మాలాటి వాళ్ళను ఫూల్స్ చెయ్యటానికా? వాడుకోటానికా?"

అబ్బయ్యనాయునికి ఛర్రుమంది.

"నువ్వెవడోయ్ అడగటానికి. నేను చేస్తే క్లాస్ రెప్రజెంటెటివ్ అయ్యేవు. ప్రిన్సిపలు చెబుతూంటే పోనీలెమ్మని బోడి తెలుగు అసోషియేషన్ సెక్రటరీ చేసేం. జనరల్ సెక్రటరి పోస్ట్ నీ కివ్వలేదని నీ కడుపు మంట. కనీసం పాంప్లెట్లు

# దీపావళి పిండివంటలు :

## గులాబి పువ్వులు

కావలసిన వస్తువులు :

బియ్యం- 2 గ్లాసులు, పంచదార- $\frac{1}{2}$ గ్లాసు, కొబ్బరికాయ- 1, ఏలకు పొడి- 1 చెంచా, డాల్డా- $\frac{1}{2}$ కే.జి.

తయారుచేయు విధానం :

ముందురోజు రాత్రి బియ్యం నీళ్ళల్లో పోసుకుని ఉంచాలి. బియ్యం శుభ్రంగా కడిగి మెత్తగా పిండి మాదిరి కొట్టాలి. కొబ్బరికాయని కొట్టి కోరి ఉంచాలి. తరువాత కోరును రోటిలోవేసి కొంచెం కొంచెంగా నీటిని పోస్తూ రుబ్బాలి. మెత్తగా రుబ్బిన తరువాత ఒక గిన్నెలోకి పాలు తీసుకుని వుంచాలి. కొట్టిన పిండిని కొబ్బరి పాలల్లోవేసి కలుపుతూ. పంచదార కూడా వేసి బాగా కలపాలి. దోసెల పిండి మాదిరిగా పల్చగా ఉండాలి. పిండిలో పంచదార బాగా కరిగిన తరువాత ఏలకుపొడివేసి ఉంచాలి. బాణలిలో డాల్డానుపోసి స్టవ్ మీద పెట్టాలి. ఈలోగా గులాబి పువ్వుల గుత్తిని శుభ్రంగా కడిగి తుడుచుకోవాలి. డాల్డా బాగా కాగిన తరువాత గులాబిపువ్వుల గుత్తిని డాల్డాలో ముంచి వెంటనే పిండిలో ముంచి మరలా డాల్డాలో ముంచాలి. ఐదు నిముషాలు డాల్డాలో వేగిన తరువాత గుత్తి నించి పువ్వు విడిపోతుంది. ఎర్రగా వేగిన తరువాత తీసి పళ్ళెంలో పెట్టి కొంచెం ఆరిన తరువాత మూతఉన్న డబ్బాలో భద్రం చేసుకోవాలి. పువ్వులన్నీ ఇదే మాదిరిగా చేసుకోవాలి. ఇవి చాలా రుచిగా ఉంటాయి. గాలి పోకుండా వుంటే పదిహేను రోజులు నిలవవుంటాయి. గులాబి పువ్వుల గుత్తి బజారులో దొరుకుతుంది.

పి. భానుమతి

కొట్టించుకొనే గతిలేని వాళ్ళూ మాట్లాడేవాళ్ళే...."

"నేను గతిలేనివాణ్ణి కాబట్టే మరోగతి లేని వానికి కాంటీన్ యివ్వటం మేలని చెప్పింది."

ప్రసాద్ వైపు ప్రిన్సిపల్ మెచ్చు

కోలుగా చూసేడు. అబ్బయ్యానాయుడు అక్కసుతో అన్నాడు.

"ఎక్కించుకొండోయ్ నెత్తిమీద - ఈ గతిలేని వాళ్ళందర్నీ - పూరేగండి పల్లెల్లో మొగుళ్ళయినారు - ఇక్కడ కూడ...."

ప్రిన్సిపల్ ఈ దశలో కలుగజేసుకోక తప్పదనుకుంటూ సర్దుబాటుగా అన్నాడు.


"మీ అందరి సమక్షంలోనే రూల్సు ప్రకారం టెండరును అంగీకరించేం. నో ఫరదర్ ఆర్గ్యుమెంట్స్ ప్లీజ్....ఒకవ్వుడు జోసఫ్ మాత్రం నీ క్లాస్‌మేట్ కదా అబ్బయ్యనాయుడూ?" అబ్బయ్యనాయుని భుజంమీద చెయ్యివేసి ప్రిన్సిపల్ గది తలుపుదాకా నడిచేడు.

"రూల్సు ప్రకారం కాంటీన్ నడపక పోనీండి, అప్పుడు తెలుస్తుంది....పదండ్రా' అబ్బయ్యనాయుడు రుసరుస లాడుతూ మిత్రబృందంతో నిష్క్రమించేడు.

దిన దిన గండాల్లో మరొక గండం గడిచింది అనుకున్నాడు ప్రిన్సిపల్. యూనియన్ వైస్ ఛెయిర్మన్ నిరంజనరెడ్డి ప్రిన్సిపల్ దగ్గరగా వచ్చి రహస్యం మాట్లాడుతున్నట్లు మెల్లిగా గొణిగేడు.

"అది సరే సార్! జోసఫ్‌కు కాకుండా ఏ ఫార్వర్డ్ కాస్ట్ వాడికిచ్చినా బావుంటుంది






కదా. మళ్ళీ టెండర్లు పిలిచి....ఎంతైనా."

ప్రిన్సిపల్ రక్తం వుడికిపోయింది.

"ప్లీజ్ లీవ్ దిస్ యిస్యూ....యిటీజ్ ఓవర్....నేస్ట్ మెంట్రీస్" ప్రిన్సిపల్ కోపాన్ని చూసి నిరంజనరెడ్డి మిగతా తన బృందంతో తప్పుకున్నాడు. ప్రసాద్ మరో యిద్దరు మిత్రులతో ప్రిన్సిపల్ నుంచి సెలవు తీసుకొని వెళ్ళేడు.

ప్రసాద్ మనస్సు కొత్త సంక్షోభంలో..

అబ్బయ్యనాయుడన్నట్లు తాను గతి లేనివాడు. తన కులమేదో తనకు తెలిసిపోయింది, తన పొరపాటు తనకు అర్థమయింది. తనది అబ్బయ్యనాయుడూ, జనార్దనరెడ్ల కులంకాదు. గతిలేని వాళ్ళ కులం.

ప్రసాద్ హృదయం తీవ్ర సంక్షోభంలో..

గదిలోపల ప్రిన్సిపల్. వెళ్ళిపోతున్న విద్యార్థుల్ని, కాలేజీ ఆవరణంలో ఎటు చూసినా వున్న సర్కారు తుమ్మ కంప చెట్లనూ, వాటిమధ్య వెక్కిరించినట్లు మొగ్గలు తొడుగుతున్న రెండు మూడు ఎర్ర సుంకేసరి చెట్లనూ కిటికీలోంచి చూస్తూ; రాబోయే గొడవల్నెలా ఎదుర్కోవాలో అనే ఆలోచనలతో సతమత మవుతూ ఆశా, నిరాశల మధ్య వూగిపోతూ తన ఆఫీసు గదిలో ప్రిన్సిపల్....

అడ్డూ ఆపూలేని సర్కారు తుమ్మకంప మధ్య కాలిబాటలో ప్రసాద్, అతని యిద్దరు మిత్రులూ.

"కోటయ్యా" ప్యూన్ కోటయ్యను ప్రిన్సిపల్ పిలిచేడు.

"అయ్యా"

"కాలేజీ అంతటా ఆ వెధవ కంపచెట్లే. ఎన్నిసార్లు కొట్టించినా యివి చావవేమిటి?"

"ఈ సారి కిరిసినాలు మొదళ్ళమీద పోసి కాల్పిస్తాం అయ్యా."

"అట్లయినా ఈ మొండి కంప చస్తుందంటావా? చూడు ఆ రకం సుంకేసరి చెట్లను కాలేజీ అంతా నాటాలి."

"ఈ నేల్లో సరిగా రావటం లేదయ్యా"

"ఆ రెండు మూడూ ఎట్లొచ్చేయి. బుద్ధిలేక పోతేసరి....వూఁ తలుపేసుకో" ప్రిన్సిపల్ విసుగ్గా సీట్లోంచీ లేచేడు.

"గడ్డమార్చి పద్ధతిగా ఎరువు అదీ వేసి నీళ్ళు పోస్తే రావచ్చు నయ్యగారూ" కోటయ్య సర్దుకున్నాడు.

"నీ మొహం పద్ధతిలే....జనార్దనరెడ్డి దగ్గర కొలువు చేస్తున్నావేమిటి పద్ధతంటున్నావు....పద" ప్రిన్సిపల్ పగలబడి నవ్వేడు.

"ఈయన కేదో కొస వెర్రి వుందనుకున్నాడు. ప్రిన్సిపల్ కొత్త ప్యూన్ కోటయ్య. ★